## క్లుప్తంగా

### దరఖాస్తుల ఆహ్వానం

నర్సంపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్)లో హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్, బోటనీ, జువాలజీ, క్రాప్ ప్రొడక్షన్ సబ్జెక్టుల్లో ఒక్కో పోస్టు కోసం గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి ఈనెల 9న మధ్యాహ్నం 3 గంటల లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ కలిగిన వారు అర్హులని తెలిపారు. నెట్, సెట్, పీహెచ్‌డీ కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. వివరాలకు కళాశాలలో సంప్రదించాలన్నారు.

### గిరిజన యువకుడికి డాక్టరేట్

చెన్నారావుపేట: మండలంలోని ఎల్లాయగూడెం శివారు కొర్ర తండాకు చెందిన గిరిజన యువకుడు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్) దన్బాద్ నుంచి 'డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ఆప్టిమైజేషన్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్' అంశంపై బుధవారం డాక్టరేట్ అందుకున్నాడు. తండాకు చెందిన కొర్ర చత్రు -పూలమ్మ కుమారుడు బాలు ఎంహెచ్‌ఆర్‌డీ నుంచి నేషనల్ ఫెలోషిప్‌కు ఎంపికయ్యాడు. ప్రొఫెసర్ వివేకానంద ముఖర్జీ గైడెన్స్‌లో 'అమెండెడ్ వెర్సిఓన్స్ ఆఫ్ స్టూడెంట్ సైకాలజీ బెస్ట్ ఆప్టిమైజేషన్ అల్గోరిధం ఫర్ డిస్ట్రిబ్యూటెడ్ జనరేషన్ అలోకేషన్ ఇన్ రెడియాల్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్' అనే అంశంపై పరిశోధనకు స్కూల్ ఆఫ్ మైన్స్ నుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ నందు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రి పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. రీసెర్చ్ స్టూడెంట్‌గా ఇంటర్నేషనల్ ప్రెస్టిజియస్ జర్నల్స్‌లో తన రీసెర్చ్ టాపిక్‌పై సిక్స్ రిసెర్చ్ ఆర్టికల్స్‌ని పబ్లిష్ చేశాడు.

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

వర్ధన్నపేట : బైక్‌పై వెళ్తున్న వ్యక్తులకు రహదారిపై అడ్డుగా వచ్చిన దూడను ఢీ కొట్టడంతో ఇరువురు కిందపడి తీవ్రగాయాలైన సంఘటన శుక్రవారం కడారిగూడెంలో చోటుచేసుకుంది. రాయపర్తి మండలం విద్యానగర్ తండా కేశవపురం గ్రామానికి చెందిన నేతావత్ రాంబాబు, భూక్యా మాన్‌సింగ్‌లు బోరు మోటారు మరమ్మతులు చేయడానికి వర్ధన్నపేట మండలంలోని కడారిగూడెం గ్రామానికి బైక్‌పై బయలుదేరారు. ఇల్లంద శివారు జాతీయ రహదారిపై ఒక్కసారిగా దూడ అడ్డురావడంతో దానిని ఢీ కొట్టి అదుపు తప్పికింద పడడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 సమాచారం అందించగా క్షతగాత్రులను వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

### పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలి



పర్వతగిరి: మండలంలోని ప్రతీ గ్రామంలో పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీఓ శంకర్‌నాయక్ సూచించారు. మండల కేంద్రంలో ఫ్రైడే డ్రై డే సందర్భంగా శుక్రవారం గ్రామంలోని పలు వీధులలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు, హెల్త్ సిబ్బందితో కలిసి సీజనల్ వ్యాధుల పట్ల సూచనలు చేశారు. ఎంపీడీఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రఘు పాల్గొన్నారు.

### ఘనంగా 'కుడా' చైర్మన్ జన్మదిన వేడుకలు



సంగెం: కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మునుకుంట్ల కోటేశ్వర్, రమేష్, సంపత్ రెడ్డి, రవికుమార్, నాగరాజు, రాజు, సాంబయ్య, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

### అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఖానాపురం: గ్రామంలోని సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని రంగాపురం గ్రామస్తులు శ్రీనివాసరావు, మహేష్, సదయ్యలు కోరా రు. ఈ మేరకు కలెక్టర్ సత్యశారదాదేవి, ఆర్డీఓ కార్యాలయాల్లో శుక్రవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గ్రామంలో వీధి దీపాలు సరిగా పని చేయడం లేదన్నారు. పంచాయతీలో పాలన అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఈ విషయంపై ఎంపీడీఓకు ఫిర్యాదు చేసినా కనీసం పర్యవేక్షించిన సందర్భం కూడా లేదన్నారు. సమస్యలపై నిర్లక్ష్యం చేస్తున్న ఇరువురిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే స్పందించి న అధికారులు వీధి దీపాలకు ఏర్పాట్లు చేశారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

● డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాశ్

నర్సంపేట రూరల్ : ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాశ్ అన్నారు. పట్టణంలోని ద్వారకపేటలో కీర్తనకు డెంగీ పాజిటివ్ రావడంతో బానోజీపేట పీహెచ్‌సీ వైద్యాధికారి అరుణ్‌చంద్రతో కలిసి ప్రకాశ్ వారి ఇంటికి వెళ్లి పరిశీలించారు. ఇంటి చుట్టూ దోమల నివారణ మందులను మునిసిపాలిటీ సిబ్బందితో పిచికారీ చేయించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాశ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



నర్సంపేట రూరల్ : డెంగీ వచ్చిన కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న డీడీఎంహెచ్ఓ ప్రకాశ్



నర్సంపేట : కళాజాత ద్వారా అవగాహన కల్పిస్తున్న సుమన్

**పాటల ద్వారా చైతన్యం**

నర్సంపేట: వర్షాకాలంలో పట్టణ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ సూచించారు. పట్టణంలోని సంజయ్‌గాంధీ నగర్‌లో శుక్రవారం పరిసరాల పరిశుభ్రతపై ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచారు. కార్యక్రమంలో యోచన తాళ్ల సునిల్, పడిదం రాజేందర్, గాదెపాక బాబు, బరిగల రవీందర్, చాంద్‌పాషా, ప్రశాంత్, రవి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులపై అప్రమత్తత అవసరం

● ఒక డెంగీ నమోదు



పైరిత్రంను పిచికారీ చేయిస్తున్న వైద్యాధికారులు

ఖానాపురం: సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అప్రమత్తత అవసరమని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య అన్నారు. మండలంలోని చిలుకమ్మనగర్‌లో ఉచిత వైద్యశిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగీ, మలేరియా కిట్స్ ద్వారా 31 మందికి పరీక్షలు చేయగా ఒకరికి పాజిటివ్ వచ్చింది. దీంతో గ్రామంలోని మురికి కాల్వలతో పాటు ఇండ్ల చుట్టూ నీటి నిల్వలు ఉన్న చోట్ల తిమోపాస్ స్ప్రే, పైరిత్రం మందును పిచికారీ చేయించారు. మరో 84 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. పల్లె దవాఖాన వైద్యులు సతీష్, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి సురేశ్ పాల్గొన్నారు.



పర్వతగిరి : విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

**విద్యార్థులకు వైద్యపరీక్షలు**

పర్వతగిరి: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి.ఉదయ్‌రాజ్, డాక్టర్ రమాదేవిలు సూచించారు. స్థానిక ప్రభుత్వ ఎస్సీ బాయ్స్ స్కూల్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ బాలికల హాస్టల్‌లో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ బాయ్స్ స్కూల్‌లో 60 మంది, సోషల్ వెల్ఫేర్ బాలికల స్కూల్‌లో 125 మంది విద్యార్థులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం హేమలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అటెన్షన్ ప్లీజ్



### గేట్‌వాల్వ్ వద్ద నిలిచిన నీరు

గ్రామాల్లో నల్లాల ద్వారా నీటి విడుదల ప్రతీ రోజు చేపడుతుంటారు. వరుసగా కురిసిన వర్షాలతో గేట్‌వాల్వ్‌ల వద్ద నీరు నిలిచిపోయింది. దీంతో అందులో నుంచే నీటి విడుదల కార్యక్రమం జరుగుతుంది. ఇలా ఉంటే ప్రజలు అనారోగ్యాల బారిన పడతారని, వాటి మధ్య శుభ్రం చేయించాలని కోరుతున్నారు.

– ఖానాపురం

ప్రశ్నించాల్సిన అధికారి పేరు :
అబేద, పంచాయతీ కార్యదర్శి
ఫోన్‌నంబర్: 99127 35421

# పోషకాహారంతోనే ఆరోగ్యం



వర్ధన్నపేట: మాట్లాడుతున్న డాక్టర్ సురేశ్

వర్ధన్నపేట: పోషకాహారంతో గర్భిణిలు, బాలింతలు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పల్లె దవాఖానా డాక్టర్ సురేశ్ అన్నారు. మండలంలోని ఇల్లందలో శుక్రవారం పోషణ మాసం సందర్భంగా అంగన్‌వాడీ సెంటర్‌లో పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ పోషకాహారంతో పాటు అన్ని రకాల పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు తీసుకుంటే రక్తహీరత లేకుండా ఉంటుందన్నారు. పిల్లవాడి బరువు సరిగా ఉంటే బాలామృతం సరిపోతుందని, తక్కువగా ఉంటే 'సామ్', 'మామ్' వంటి బాలామృతం ప్లస్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కుడల చంద్రకళ, వైద్యులు మల్ కిషోర్, ఏఎన్ఎం సరోజ, అపరం, అంగన్‌వాడీ టీచర్లు తదిరులు పాల్గొన్నారు.



చెన్నారావుపేట : ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు, గర్భిణులు

చెన్నారావుపేట: పోషకాహారంతోనే తల్లి పిల్లలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని సూపర్‌వైజర్ రాధ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం గ్రామ పంచాయతీలో పోషకాహార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగ నిరోధక శక్తి పెరగడానికి పోషకాహారం తీసుకోవాలన్నారు. ముందుగా అంగన్‌వాడీ టీచర్లు పోషకాహార ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పోషణ మాసంపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మంజుల, సరోజన, విజయ, అంతుమేరి, సునిత, ఆశ వర్కర్లు విజయ, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఉన్నారు.

## వాసవి సేవలను విస్తరిస్తాం



గీసుకొండ: తమ క్లబ్ సేవలను మరింత విస్తరించి ప్రజలకు అందుబాటులో ఉంటామని వాసవి క్లబ్ కాశిబుగ్గ అధ్యక్షుడు డాక్టర్ అల్లూరి సంపత్‌కుమార్ అన్నారు. శుక్రవారం నగరంలోని ధర్మారంలో క్లబ్ వ్యవస్థాపకుడు కేజీ గుప్తా జయంతి వారోత్సవాల్లో భాగంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టిన సందర్భంగా ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడారు. క్లబ్ సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తె స్తామన్నారు. క్లబ్ కార్యదర్శి వీరభద్రయ్య, వైస్ ప్రెసిడెంట్ పి.రమేశ్, కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, మోహన్‌రావు పాల్గొన్నారు. సందర్భంగా స్థానిక జర్నలిస్టులను సన్మానించారు.

# యూత్ సభ్యులను అధిక మెజార్టీతో గెలిపించాలి

చెన్నారావుపేట : యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఎమ్మెల్యే మాధవరెడ్డి బలపరిచిన అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేశ్ పిలుపునిచ్చారు. మండలంలోని లింగాపురంలో విత్ ఐవైసీ ద్వారా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యువజన కాంగ్రెస్ అభ్యర్థిగా జక్కిడి శివచరణ్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అభ్యర్థిగా ఓరుగంటి మైపాల్, జిల్లా యువజన కాంగ్రెస్ అభ్యర్థిగా కురవి పరమేశ్, నర్సంపేట నియోజకవర్గ అభ్యర్థిగా తుమ్మలపల్లి సందీప్, చెన్నారావుపేట మండల అధ్యక్ష అభ్యర్థిగా బండి హరీష్‌లను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య, ఎన్నికల ఇన్‌చార్జ్ పబ్బతి సతీష్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేముల ఇంద్రదేవ్, మాజీ సర్పంచ్ కుమారస్వామి, తదితరులు ఉన్నారు.



యూత్ సభ్యులకు అవగాహన కల్పిస్తున్న యువజన కాంగ్రెస్ అభ్యర్థులు

## ప్రజా సమస్యలపై సమరభేరి



సంగెం: గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలపై సమరభేరి మోగిస్తున్నట్లు ఎంపీపీఐయూ మండల కార్యదర్శి ఇస్మాయిల్ అన్నారు. శుక్రవారం మండలంలోని కుంటపల్లిలో పర్యటించి శిథిలావస్థలో అంగన్‌వాడీ కేంద్రం, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, సైడ్ కాల్వలు లేక వీధుల్లో మురుగునీరు నిల్వ ఉండడం, అన్ని వీధుల్లో సీసీ రోడ్లు లేవని గుర్తించి సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందించినట్లు తెలిపారు. అలాగే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోనే రాంచందర్, జక్క అశోక్, రౌతు శ్రీనివాస్, సాంబయ్య, ఐలయ్య, రాజు, శివకుమార్ పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సై

చెన్నారావుపేట: నూతన ఎస్సైగా రాజేష్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా నర్సంపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రాజేష్‌రెడ్డి చెన్నారా వుపేటకు, ఇక్కడ విధులు నిర్వహిస్తున్న గూడ అరుణ్ నర్సంపేటకు బదిలీపై వెళ్లారు.

# పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

నర్సంపేట: భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలతో వివిధ రకాల పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భారీ వర్షాలకు పంట నష్టపోయి మృతి చెందిన రైతు కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఇళ్లు కోల్పోయిన రైతులకు వెంటనే డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు దార లింగన్న, కత్తుల కొమురన్న, లాలు, బుచ్చన్న, కుసుమ మల్లేష్, అడ్డూరి మనోహరచారి, శేఖర్, మల్లన్న, రాజేందర్, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చిర్ర సూరి

## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



శ్యాంప్రసాద్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నర్సంపేట: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవంలో భాగంగా వరంగల్ జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానోత్సవంలో నర్సంపేట జెడ్పీహెచ్ఎస్ మోడల్ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయుడు పాత శ్యాంప్రసాద్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులు శ్యామ్‌ప్రసాద్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఎం.శాంతకుమారి మాట్లాడుతూ శ్యాంప్రసాద్ విద్యా వ్యవస్థకు చేసిన సేవలకు గుర్తింపు లభించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఎస్. నందగోపాలస్వామి, ఎం.మురళి, ఎస్.సుజాత, పి.కుమారస్వామి, వి.సురేందర్, రవి, జరనీకుమారి, సుజన, శ్రీలత పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి



ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న నిర్వాహకులు

వర్ధన్నపేట : ఎయిడ్స్ వ్యాధిపై పూర్తి స్థాయిలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శాంతారాజ్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛంద సంస్థ, తెలంగాణ ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ హెచ్ఐవీపై అపోహలు ముందుగా తొలగిపోవాలన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై వివక్ష చూపకూడదన్నారు. ప్రిన్సిపాల్ వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పీఓపీ వద్దు.. మట్టి విగ్రహాలే ముద్దు



సంగెం : మట్టి గణపతులతో ఉపాధ్యాయులు, విద్యార్థులు

దుగ్గొండి: ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వద్దు.. మట్టి గణపతులు ముద్దు నినాదంతో మండలంలోని గిర్నిబావిలోని న్యూవిజన్ హైస్కూల్ విద్యార్థులు శుక్రవారం మట్టి గణపతులను తయారు చేయడం ప్రారంభించారు. తయారు చేసిన మట్టి విగ్రహాలను మండలంలోని వివిధ గ్రామాలకు అందించనున్నట్లు పాఠశాల హెచ్ఎం మహిపాల్‌రెడ్డి, కరస్పాండెంట్ పోరెడ్డి నర్సింహారెడ్డి తెలిపారు. దేశాయిపల్లి ప్రభుత్వ పాఠశాలలో మట్టి విగ్రహం తయారు చేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు ముందస్తు పూజలు నిర్వహించారు. హెచ్ఎం రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను వాడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పోషయ్య అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కల్చరల్ కల్బ్ ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో విద్యార్థులు తయారు చేసిన వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ రాజు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్, కల్చరల్ క్లబ్ కన్వీనర్ రజిత, అకడమిక్ కో ఆర్డినేటర్ విష్ణుకుమార్, మాధవి, స్నేహారెడ్డి, సంధ్య, పాల్గొన్నారు.

సంగెం: పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే శ్రేష్టమని ప్రధానోపాధ్యాయులు తాటిపాముల రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మట్టి గణపతుల ప్రాముఖ్యతను తెలియజేస్తు డ్రాయింగ్ మాస్టర్ ఈశ్వర్ ఆధర్యంలో మట్టి గణపతులను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. .



నర్సంపేట రూరల్ : మట్టితో తయారుచేసిన గణనాథుల విగ్రహాలతో విద్యార్థులు

చెన్నారావుపేట : మట్టి విగ్రహాలనే పూజించాలని ఉప్పరపల్లి హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు వేడుకుంటున్నారు. పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి మట్టి విగ్రహాలను తయారు చేశారు. హెచ్ఎం జయ, పాల్గొన్నారు.

నర్సంపేట రూరల్ : మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని బాలాజీ టెక్నో స్కూల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని లక్నెపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతోనే స్వయంగా వినాయక విగ్రహాలనుతయారుచేయించారు. 120 మంది విద్యార్థులు మట్టి విగ్రహాలను తయారుచేశారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం వస్తున్నారని..



హర్యాతండా అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో శుక్రవారం నాటిన పూలు, పండ్ల మొక్కలు

గీసుకొండ: మండలంలోని హర్యాతండా అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రభుత్వం మోడల్ కేంద్రంగా ఎంపిక చేయడం, ఈనెల 9న సీఎం రేవంత్‌రెడ్డి ఈ కేంద్రంలో ప్రీప్రైమరీ (ఒకటి నుంచి మూడో తరగతి వరకు) తరగతులను ప్రారంభించడానికి వస్తున్నారని తెలిసి అధికారులు హైరానా పడుతున్నారు. సీఎం తన పర్యటనలో భాగంగా.. నర్సంపేట మెడికల్ కాలేజీని ప్రారంభించిన అనంతరం వరంగల్ వైపు వెళ్తున్న క్రమంలో గీసుకొండ మండల పరిధి ఓంకార్ స్తూపం సమీపంలో వరంగల్–నర్సంపేట రహదారి పక్కనే ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో తరగతుల్ని ప్రారంభిస్తారని తెలిసి సంబంధిత అధికారులు అక్కడే తిష్టవేసి ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో ఈ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎవరూ పట్టించుకోకపోగా శుక్రవారం సీఎం వస్తున్నారని తెలిసి.. రంగులు వేయడం, పూలు, పండ్ల మొక్కలు నాటే పనులు చేస్తుండడంతో అంగన్‌వాడీ కేంద్రం కొత్తగా కనిపిస్తోంది.

# బాధిత కుటుంబాలకు పరామర్శ



దుగ్గొండి: బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రేవూరి



సంగెం : కుంటపల్లిలో పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి

దుగ్గొండి: మండలంలోని చలపర్తికి చెందిన నల్లసాయిరెడ్డి తల్లి రాధమ్మ(98) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈమేరకు ప్యానల్ స్పీకర్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతురాలి కుమారులు సాయిరెడ్డి, నర్సిరెడ్డిలను ఓదార్చారు. మృతదేహాన్ని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. వారివెంట సుదర్శన్,సంతోష్‌నాయక్, తీష్, రాజమౌళి, అశోక్‌రెడ్డి, యాదవరెడ్డి ఉన్నారు.

సంగెం : మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. కాపులకనిపర్తి, కుంటపల్లి, నలబెల్లి గ్రామాల్లో ఇటీవల మరణించిన సదిరం ఎల్లమ్మ, చిర్ర యాకయ్య, ఎస్‌కే కరీం కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.

**బ్రిడ్జి పనుల పరిశీలన....**

మండలంలోని నల్లబెల్లి నార్లవాయి మధ్యలో బ్రిడ్జి పనులు అసంపూర్తిగా ఉండడంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తాత్కాలిక రోడ్డు తెగిపోయి రాకపోకలు నిలిచిపోయాయి. సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి త్వరగా పనులు పూర్తి చేయాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు సారంగపాణి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



చెన్నారావుపేటలో..

నర్సంపేట రూరల్ : మండలంలోని గురిజాలకు చెందిన దండు సాంబయ్య (అమీన్ ) ఇటీవల మృతి చెందగా అతని కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం, క్లస్టర్ ఇన్‌చార్జ్ మోటూరి రవిలు పరామర్శించారు. అనంతరం 50 కిలోల బియ్యం అందించారు. సదానందం, రాజు, రవి, కుమారస్వామి, నవీన్ ఉన్నారు.

**బాల్యమిత్రుల ఆర్థికసాయం**

చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన పున్నం రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా తనతో కలిసి చదువుకున్న బాల్యమిత్రులు శుక్రవారం రూ. 35 వేల ఆర్థికసాయంను, 75 కిలోల బియ్యను అందించారు.